క్లుప్తంగా

శుకబ్రహ్మాశ్రమ పీఠాధిపతికి సన్మానం



విద్యాస్వరూపానందగిరిస్వామిని సన్మానిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని శుకబ్రహ్మాశ్రమం పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరిస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు ఆశ్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణమూర్తి, రత్నంరెడ్డి, పేట జనార్దన్, పెరుమాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలుకు ఉగాది విశిష్ట పురస్కారం



బాలును సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి : పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు, కవి, రచయిత, మిమిక్రీ కళాకారుడు కయ్యూరు బాలసుబ్రహ్మణ్యం తిరుపతి యూత్ హాస్టల్లో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకల్లో విశిష్ట పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రమణ ప్రసాద్, గ్రామీణాభివృద్ధి శాఖ డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ వెంకట నారాయణ, విజయ్ కుమార్, గోపాల్, శ్రీరాములు, శ్రీహరి రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పైడి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పెంచుదాం



మొక్కలను పంపిణీ చేస్తున్న సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ ప్రతినిధులు

ఏర్పేడు(రేణిగుంట): మొక్కలు పెంచి పచ్చదనంతో నిండిన ప్రకృతిని సృష్టిద్దామని సేవ్ ఆక్సిజన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కేశవ్ అన్నారు. మండలంలోని చెల్లూరు క్రాస్ వద్ద ఆదివారం పర్యావరణ పెంపులో భాగంగా ఉచితంగా మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మహేష్, సాయి, గిరీష్, యశ్వంత్, జగదీష్ పాల్గొన్నారు.

విశిష్ట సేవకు గుర్తింపు



సీఎం చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ముని మల్లికార్జున్

శ్రీకాళహస్తి: ఉగాది పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సాహిత్య కళా రంగంలో, విశిష్ట సేవకు గుర్తింపుగా కళారత్న హంస పురస్కారాన్ని శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టకు చెందిన ముని కృష్ణయ్య సులోచన కుమారుడు ముని మల్లికార్జున్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆదివారం విజయవాడలో సంగీతం విభాగంలో ఈ అవార్డు అందుకున్నారు. కర్ణాటక మ్యూజిక్ డోలులో సర్టిఫికెట్ కోర్సు, శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ నుంచి డిప్లొమా ఇన్ డోలు పూర్తి చేసి శ్రీకాళహస్తి ఆలయంలో భజంత్రీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆల్ ఇండియా రేడియో బి గ్రేడ్ ఆర్టిస్టుగా గుర్తింపు పొందారు.

రంజాన్ వేడుకలకు మసీదులు ముస్తాబు



నీర్పాకోటలో మసీదు వద్ద ముస్లింలతో మాట్లాడుతున్న సీఐ తిమ్మయ్య

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో రంజాన్ పండుగకు మసీదులు ముస్తాబయ్యాయి. నీర్పాకోట, కాటూరు, గాజులపెళ్లూరు గ్రామాల్లోని మసీదులకు ముస్లింలు రంగులు వేసి, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మసీదు లోపల రకరకాల ప్లాస్టిక్ పూలతో తీర్చిదిద్దారు. ఇదలా ఉంచితే, నీర్పాకోటలోని మసీదు వద్దనున్న ముస్లింలతో సీఐ తిమ్మయ్య ఆదివారం మాట్లాడారు. వారికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తిభావాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

శ్రీకాళహస్తి: ధ్వజస్తంభం వద్ద ఆకట్టుకుంటున్న పుష్పాలంకరణ





పూజలు చేస్తున్న వేదపండితులు



ఘనంగా ఉగాది సంబరాలు

శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశ్వావసు నామ సంవత్సరం పురస్కరించుకుని ఆదివారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో, వెలుపల ఏర్పాటు చేసిన పుష్ప, విద్యుత్ దీపాలంకరణలో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయానికి ప్రవేశించే నాలుగు మార్గాల్లో విశ్వావసు నామ సంవత్సరాది పుష్ప స్వాగత తోరణాలు ఎంతగానో ఆకర్షించాయి. భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు. స్వామి అమ్మవార్ల ఉత్సతమూర్తులకు వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య చంద, పంచామృతం, క్షీర, నారికేళం వంటి అభిషేకాలు చేశారు. అనంతరం విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో బాపిరెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

భక్త కన్నప్పకు పూజలు

పట్టణంలోని తేరువీధిలో ఉన్న భక్తకన్నప్ప ఆలయాన్ని విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు. అనంతరం భక్తకన్నప్ప కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణమూర్తి, ఆశా కిరణ్, ఆవుల శ్రీనివాసులు, అశోక్‌కుమార్, విజయకుమార్‌రెడ్డి, రాజా, అయ్యప్ప, మధు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో ఉగాది పూజలు

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): రేణిగుంట మండలంలోని ప్రధాన దేవాలయాల్లో ఉగాది పర్వదినాన ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ విశ్వావసు సంవత్సరాది పర్వదినాన ఆదివారం మండలంలోని రామకృష్ణాపురంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి దేవాలయంలో ధర్మకర్త మునికృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రహీం, శంకర్ రెడ్డి, రాఘవేంద్ర, రాము, రాజా రాయల్ తదితరులు పాల్గొన్నారు. రేణిగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, సాయిబాబా మందిరం, గంగమ్మ దేవాలయం, గాజుల మండ్యంలోని శ్రీ కామాక్షి సమేత ములస్థానేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఉగాది పచ్చడిని పంచిపెట్టారు.

అమ్మవారి సేవలో మాజీ ఎమ్మెల్సీ

కరకంబాడిలో వెలసిన శ్రీ కట్ట పుట్టాలమ్మ అమ్మవారిని ఉగాది సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బత్తల చెంగల్రాయులు, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు నారాయణ ముదిరాజ్, రాష్ట్ర టీడీపీ ముదిరాజ్ కన్వీనర్ పిఎల్ రావు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు శంకర్, జిల్లా అధ్యక్షుడు జయరాం ముదిరాజ్ దర్శించుకున్నారు. అతిథులను ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు కురకాల్వ రామచంద్రయ్య, వాసు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో మాజీ ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: ఉగాదిని పురస్కరించుకుని ఆదివారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు ఆయన్ను ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పాలకమండలి మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, నాయకులు సురావారి సురేష్, శరవణ కుమార్, కంఠా ఉదయ్, మున్నా రాయల్, జయశ్యామ్‌రాయల్, కొల్లూరు హరినాథ్‌నాయుడు, శివయాదవ్, గణేష్, పెరుమాల్, బాలిరెడ్డి, యశ్వంత్, కృష్ణ, జీవీకే రెడ్డి, జొన్నలగడ్డ రవి, అఖిల్ పాల్గొన్నారు.



ఆలయం వద్ద మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తదితరులు

గుడిమల్లంలో..

ఏర్పేడు(రేణిగుంట): ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన పరశురామేశ్వరాలయంలో ఉగాది సంబరాలు వేడుకగా నిర్వహించారు. అందులో భాగంగా శ్రీవల్లీ సమేత పరశురామేశ్వరుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ ఈవో రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. మండలంలోని పాపానాయుడుపేట భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేశారు. బండారుపల్లి అంకమ్మతల్లి ఆలయంలో విశేష పూజలు చేసి ఊరేగించారు.



శ్రీకాళహస్తి: ఉగాది పచ్చడి



రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): మాజీ ఎమ్మెల్సీని సత్కరిస్తున్న ఆలయ ధర్మకర్త వాసు



రేణిగుంట శ్రీ అంకాళ పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు









శ్రీకాళహస్తి: స్వామి అమ్మవార్లకు అభిషేకాలు చేస్తున్న అర్చకులు, ఉగాది ప్రసాదం పంపిణీ చేస్తున్న ఈవో బాపిరెడ్డి, భిక్షాల గాలిగోపురం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత తోరణం, భక్తులకు అన్నదానం చేస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

ఉగాది కవితల ఉషస్సు

శ్రీకాళహస్తి: విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సరాదిని పురస్కరించుకుని ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి నిర్వహణలో ఉగాది కవి సమ్మేళనం, శ్రీ లగడపాటి భాస్కర్ సాహితీ పురస్కారం ప్రదానం ఘనంగా నిర్వహించారు. పలువురు కవులు, రచయితలు పాల్గొని ఉగాది ప్రాశస్త్యాన్ని, సమకాలీన సమాజ స్థితిగతులను, మానవ విలువలు ప్రాధాన్యతను వివరిస్తూ రాసిన స్వీయ కవితలను వినిపించారు. అనంతరం లగడపాటి భాస్కర్ సాహితీ పురస్కారాలను వారి కుమార్తెలు లగడపాటి కిరణ్మయి, కృష్ణశశి సాహితీ రంగంలో కృషి చేసిన గొడుగుచింత గోవిందయ్య, నారాయణ స్వామికి రూ.5వేలు నగదు, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. పాల్గొన్న కవులందరికీ సత్కారంతో పాటు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు తీగల వెంకటయ్య, గురునాథం, గణేష్, బాల ముని శివకుమార్, మునిసుబ్బారెడ్డి, షణ్ముగంతో పాటు ఒబ్బు దేవిప్రసాద్, మునస్వామి, రవి కుమార్, పిళ్లారి బత్తినయ్య, మంజునాథ్, గోపాలకృష్ణ, చెంగారెడ్డి, గాంధీ, చెంచుకృష్ణ పిళ్లై, సహదేవుడు, రాధాకృష్ణ, పురుషోత్తం, మీనాకుమారి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



గొడుగుచింత గోవిందయ్య, నారాయణస్వామిని సన్మానిస్తున్న దృశ్యం

డిప్యూటీ తహసీల్దార్‌కు పరామర్శ

వరదయ్యపాళెం: వరదయ్యపాళెం డిప్యూటీ తహసీల్దార్ వెంకటసుబ్బయ్య అనారోగ్యం బారిన పడి తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో రెండు రోజుల నుంచి చికిత్స పొందుతున్నాడు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆదివారం సాయంత్రం తిరుపతికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందో వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు మునిచంద్ర నాయుడు, రవి నాయుడు, కార్తీక్ పాల్గొన్నారు.



తిరుపతిలోని ఆస్పత్రిలో డీటీని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మహిళా పారిశుధ్య కార్మికులకు పాదపూజ

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): రేణిగుంట పట్టణంలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకుని పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న పారిశుధ్య మహిళా కార్మికులందరినీ ఘనంగా సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వన్నెకుల క్షత్రియ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ జీపాలెం తేజోవతి పాల్గొని సీనియర్ మహిళా పారిశుధ్య కార్మికుల పాదాలను కడిగి పాదాభివందనం చేశారు. తేజోవతి మాట్లాడుతూ దైనందిన జీవితంలో నేటికీ పారిశుధ్య కార్మికుల శ్రమ ప్రశంసనీయమని కొనియాడారు. వారి సేవలను స్మరిస్తూ ఉగాది సందర్భంగా వారిని సన్మానించడం శుభ పరిణామం అని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ చైర్మన్ రేఖ ముంగర, బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి బిల్లే సీనప్ప, మహిళ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



కార్మికుల పాదాలు కడుగుతున్న తేజోవతి

మండలంలోని పారుశుధ్య కార్మికులను సత్కరించిన పబ్లిక్ హ్యూమన్ రైట్స్ కన్వెన్షన్ సభ్యులు

ఉన్నతాధికారులను మభ్యపెట్టే ప్రయత్నం



27వ తేదీ కాలువలో ఉన్న వ్యర్థాల చిత్రం

సాక్షి ఎఫెక్ట్..

రేణిగుంట (శ్రీకాళహస్తి రూరల్): రేణిగుంట పంచాయతీ అధికారుల తీరు ఎలా ఉందంటే పనిచేయకుండానే చేసినట్లు ఫొటోలు తీసి ఉన్నతాధికారులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారే తప్ప సమస్యను పరిష్కరించడం లేదు. రేణిగుంట పంచాయతీలోని కాలవల పరిస్థితి పై 28వ తేదీ 'స్వచ్ఛ నిర్లక్ష్యం' శీర్షికన సాక్షిలో వచ్చిన కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు వెంటనే సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. కాలవలో చెత్త శుభ్రం చేస్తున్నట్లు ఫొటోలు తీసుకొని ఎక్కడ చెత్తను అక్కడే వదిలేశారు. కానీ కాలవలో మాత్రం వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా వాస్తవాన్ని పరిశీలించాల్సి ఉంది.



వ్యర్థాలు శుభ్రం చేశామని చెప్పిన తర్వాత 30వ తేదీ కాలువలో ఉన్న వ్యర్థాలు

వెంకన్న ఆలయంలో ఉగాది వేడుకలు

నారాయణవనం: టీటీడీ అనుబంధ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం తెలుగు సంవత్సరాది ఉగాదిని వేడుకగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు టీటీడీ పట్టువస్త్రాలను సమర్పించి ఆస్థానం నిర్వహించారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని వేదపండితులు పఠనం చేశారు. ఉదయం సుప్రభాత సేవత ఆలయాన్ని తెరచి నిత్యపూజా కైంకర్యాలను పూర్తి చేసినారు. శ్రీదేవీ, భూదేవీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులకు సర్కారు అభిషేకాన్ని నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం శుద్ధి, తోమాల తదితర కార్యక్రమాలను పూర్తి చేసిన అర్చకులు ఆస్థాన మండలంలో పెద్దశేష వాహనంపై ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి, స్వర్ణాభరణాలు, సుగంధ పుష్ప మాలికలతో సుందరంగా అలంకరించారు. టీటీడీ తరపున ఆలయ అధికారులు అందజేసిన పట్టు వస్త్రాలను అర్చకులు ఉత్సవమూర్తులకు సమర్పించారు. అర్చకులు ఆస్థానం నిర్వహించి, దూప, దీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం వేదపండితులు ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. కందాయ, ఆదాయ, వ్యయ ఫలాలతో పాటు రాశుల ఫలాలను చదివి వినిపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి అక్షింతలను అందజేశారు. ఆలయ అధికారి నాగరాజు, ఆర్జిత అధికారి భరత్, ప్రధాన అర్చకులు శ్రీధరభట్టాచార్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండుగను ఆదివారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు పంచాంగ శ్రవణం చేశారు. ఇదే ఆలయంతోపాటు వినాయక దేవాలయంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. మండలంలో పల్లమాలలోని శ్రీఅభయ అంజనేయస్వామి దేవాలయం, వేమలమ్మ, చెంగాళమ్మ, వినాయకుడు, పచ్చాలమ్మ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



నారాయణవనం: కల్యాణ వెంకన్నకు ఉగాది ఆస్థానం నిర్వహిస్తున్న అర్చకులు



బుచ్చినాయుడుకండ్రిగ: శ్రీ ప్రసన్నవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న భక్తులు

ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం

వరదయ్యపాళెం: సత్యవేడు నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ మద్దతుగా నిలిచి పోరాడాలని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజ్ పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో ఆయన సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆయన విమర్శించారు. గ్రామాల్లో తిష్ట వేసిన సమస్యలను గుర్తించామని, వాటి విషయమై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలగురునాథం, మునిచంద్ర, రమణయ్య, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్నిరాజ్